



# 'ఏనుగు' వస్తే గుండాయిజం.. రౌడీయిజమే..

- నాజీవితంలో ఎక్కడా పొరపాటు చేయలేదు
- నిండు మనస్సుతో ఆశీర్వదించండి..
- ఎన్నికల ప్రచారంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏం చేసినవ్..?



సంగమేశ్వర కాలనీ చౌరస్తాలో మాట్లాడుతున్న పోచారం



ప్రచారంలో పాల్గొన్న జనం

బాన్సువాడ, నవంబర్ 27 : బాన్సువాడ పట్టణం 2014కు ముందు ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లుందీ.. ఒక్కసారి ఆలోచన చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి ప్రజలు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడలోని సంగమేశ్వర కాలనీ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంద ర్‌రెడ్డి మాత్రం ఓ దుర్మార్గుడని, ఆయనది గుండాయిజం, రౌడీ యిజం అని అన్నారు. ఎవరైనా కార్యకర్తలు పనులు చేయించా లని అడిగితే పోలీస్‌స్టేషన్‌లో వేసి కొట్టించేవాడని తెలిపారు. నా జీవితంలో నేను ఎక్కడా పొరపాటు, ఎవరికీ అన్యాయం చేయ లేదని అన్నారు. పది రూపాయల మట్టి కుండ కొనేటప్పుడు పదిసార్లు పరీక్ష చేసి కొంటామని అన్నారు. మనకు ఐదు సంవ త్సరాలు సేవ చేసే నాయకుడిని ఆలోచన చేసి సరిగ్గా ఓటు వేసి గెలిపించాలని సూచించారు. బాన్సువాడ అభివృద్ధి చెందింది, పోచారం శ్రీనివాసరెడ్డి నిజంగానే అభివృద్ధి చేశాడని మీ మన సుకు అనిపిస్తే ఓటు వేయండి అని అన్నారు. బాన్సువాడ మండలంలోని మొగులాన్‌పల్లి గ్రామంలో, తాడ్కోల్ డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ, దాల్మల్ కుచ్చ, బాన్సువాడలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో స్పీకర్ ప్రచారం నిర్వహించారు.

**బాన్సువాడలోని వార్డుల్లో స్పీకర్ ప్రచారం..**

బాన్సువాడలోని 6, 7, 8, 9, 10, 11, 12 వార్డుల్లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు స్పీకర్‌ను ఘనంగా స్వాగతించారు. తనతో ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గంగాధర్, షేక్ జుబేర్, కౌన్సిలర్లు రమాదేవి, సరిత, రవీందర్‌రె డ్డి, సుగుణ, కిరణ్, వెంకటేశ్, లింగమేశ్వర్, బాడిశ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అనిత, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సిం హులు, వైస్ చైర్మన్ రాజు, మైనార్టీ నాయకులు మీరా, మహ్మద్ ఎజాస్, వాహబ్, అలిమొద్దీన్ బాబా, ప్రతిమారెడ్డి తదితరులు ఉన్నారు.

**రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది..**

చందూర్, నవంబర్ 27 : రైతు బాగుంటేనే దేశం బాగుంటుంద ని, నియోజకవర్గంలో రైతులే ఎక్కువగా ఉన్నారని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. చందూర్‌లో సభాపతి పోచారం సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా పోచారం మాట్లాడుతూ.. అంబానీ, ఆదానీలకు కోట్ల రూపాయల సంపద ఉన్నా రైతు పండిస్తేనే అన్నం తినాలని అన్నారు. డబ్బులను వండుకు తినలేరని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు. అందుకే కేసీఆర్ రైతుల క్షేమం కోసం అన్నింటిని ఏర్పాటు చేశారన్నారు. కొన్ని ఏరియాల్లో నీరందక సొప్ప, మక్క పంటలు వేస్తున్నారని సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నామన్నారు.

పనులు త్వరగా పూర్తి కావాలని అక్కడే నేనొక రూం కట్టుకుంటానని, అప్పుడే పనులు చురుగ్గా సాగుతాయన్నారు. పోచారం కమీషన్‌కు ఆశపడే వ్యక్తి కాదని, నేను చేసే పనులు భావితరాలకు గుర్తుండేలా ఉండాలని ప్రజలకోసం తపిస్తానని అన్నారు. డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి, పోచారం రవీందర్‌రెడ్డి, ఎంపీపీ లావణ్య, సర్పంచులు సాయారెడ్డి, సత్యనారాయణ, దేవీసింగ్, గంగారాం, రవి, అశోక్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 75 శాతం ఓటర్లు బీఆర్ఎస్ వైపే మొగ్గు



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

వర్ని, నవంబర్ 27 : బాన్సువాడ నియోజకవర్గంలో 75 శాతం ఓటర్లు బీఆర్ఎస్‌వైపే ఉన్నారని పోచారం శ్రీనివాసరెడ్డి సూచిం చారు. వర్ని, చందూర్, మోస్రా, రుద్రూరు, కోటగిరి, పొతంగల్ మండలాల్లోని ఆయా గ్రామాల బూత్ ఇన్‌చార్జిలకు వర్నిలోని సీసీడీలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాము నిర్వహించిన సర్వేలో ఓటర్లు ప్రత్యర్థులను నమ్మడంలేదని, అభి వృద్ధికే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రత్యర్థులు దొంగ ఓట్లు వేయించేందుకు ప్రయత్నిస్తారని, బూత్‌లోకి కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే గుర్తించాలని సూచించారు. ఈవీఎం యంత్రాలపై ఓటర్లకు ముందుగానే అవగాహన కల్పించి కారు గుర్తు పక్కనే ఉన్న నీలి రంగు బటన్‌ను నొక్కేలా చూడాలని అన్నారు. పోలింగ్ కంపార్ట్‌మెంటులో వెలుతురు ఉండేలా ముందుగానే అధికారులకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, వర్ని, రుద్రూరు, చందూర్, మోస్రా, కోటగిరి మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, బూత్ కమిటీ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్తల మోటర్ సైకిల్ ర్యాలీ**

వర్ని మండలం జాకోర లిఫ్ట్ పరిధిలోని జాకోర, అంతాపూర్, పొట్టి గుట్ట తండా, మల్లారం, కూనీపూర్, జలాల్‌పూర్, సైద్‌పూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సోమవారం భారీ ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మల్లారం గ్రామం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆయా గ్రామాల మీదుగా చందూర్ మండలంలో నిర్వహించే బహిరంగ సమావేశానికి తరలి వెళ్లారు.

# రవీందర్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు..

బాన్సువాడ, నవంబర్ 27 : ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఏనుగు రవీందర్‌రెడ్డి ఒక కబ్జాకోరు అని, దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయన మాటలు ఎవరూ నమ్మవద్దని బోర్లం అంబేద్కర్ సంఘం, దళిత సంఘం నాయకులు అన్నారు. సోమవారం వారు బాన్సువాడలో విలేకరులతో మాట్లాడారు. రవీందర్‌రెడ్డి తన గ్రామంలో దళితుల భూమిని ఆక్రమించి, వారిని పోలీసులతో కొట్టించారని ఆరోపించారు. దళితులు ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎర్రాపహాడ్ గ్రామంలో 27 ఎకరాల 19 గుంటల దళితుల భూమిని ఆక్రమించారని ఆరోపించారు. తమ భూమి తమకు ఇవ్వాలని కోరిన దళితులను నిర్దాక్షిణ్యంగా తన అనుచ రులతో కొట్టించిన వ్యక్తి ఏనుగు రవీందర్‌రెడ్డి అని మండి పడ్డారు. ఎర్రాపహాడ్‌లో జరిగిన భూ కబ్జాలు.. బాన్సు వాడ నియోజక వర్గంలో జరుగకుండా చూసుకునే బాధ్యత మనపై ఉందన్నారు. బాన్సువాడ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీని వాసరెడ్డికి మద్దతుగా దళితులందరం ఉంటామని స్పష్టం చేశారు.

సమావేశంలో బాన్సువాడ డివిజన్ దళిత సంఘం నాయకులు నెర్ర నర్సింహులు, బోర్లం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నల్లోల సాయిలు, దళితసంఘం నాయకులు మన్నె చిన్న సాయిలు, కల్లూరి రాజారాం, మన్నె నాగభూషణం, జోగోల్ల మోహన్, అనిల్, ఎర్రోళ్ల బాలు, ఆనంద్, హన్మాండ్లు, బేగరి సాయిలు, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా పోచారం వెంటే ఉంటాం..



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, నవంబర్ 27 : బాన్సువాడ నియోజకవర్గంలో తమకు అన్ని విధాలుగా అండగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి వెంటే మేమంతా ఉంటామని పద్మాశాలీ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో పోచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డికి పద్మశాలీలు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కాశీనాథ్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

బాన్సువాడ/నస్రుల్లాబాద్/ కోటగిరి/వర్ని, నవంబర్ 27 : బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ పట్టణ, బాన్సువాడ రూరల్ మండలం, నస్రుల్లాబాద్, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా తదితర మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరె డ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తు న్నారు. బాన్సువాడలోని సంగమేశ్వర ఆలయంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంగమేశ్వర కాలనీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ సరిత నర్సుగొండ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు అనిత తదితరులు ఉన్నారు. బాన్సువాడ మండలంలోని బోర్లం, బోర్లం క్యాంపు గ్రామాల్లో స్పీకర్ కోడలు సోనిరెడ్డి ఎంపీపీ దొడ్ల నీరజా వెంకట్రాంరెడ్డి సర్పంచు సరళతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నస్రుల్లా బాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంది మల్లేశ్, నాయకులు పాల్గొ న్నారు. ఉమ్మడి కోటగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.



సంగమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



బోర్లంలో ప్రచారంలో పాల్గొన్న స్పీకర్ పోచారం కోడలు సోనిరెడ్డి

# గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

## డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ రూరల్, నవంబర్ 27 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి కోరారు. సోమవారం తాడ్కోల్ గ్రామ పంచాయతీలోని రాజారాం దుబ్బ, ఎర్రమన్ను కుచ్చలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజారాం దుబ్బ, ఎర్రమన్ను కుచ్చతోపాటు బుడ్మి గ్రామాన్ని తాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సర్పంచు రాజమణి, బుడ్మి సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, నాయకులు భూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజు, లక్ష్మాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.